

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 17, డిసెంబరు, 2023 — 8 పేజీలు

రాజంపేట మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సుమిత్ర

వైస్ ఛైర్మన్‌గా పోలి మురళి రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా పోలి గ్రామానికి చెందిన ములక్కాయల సుమిత్ర ఎంపికయ్యారు. వైస్ ఛైర్మన్ గా వైసిపి నాయకులుగా ఉన్నటువంటి సుమిత్ర భర్త పోలి మురళి రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్నటువంటి పోలి రామసుబ్బమ్మ, వైస్ చైర్మన్ గా ఉన్నటువంటి పోలి వెంకటసుబ్బారెడ్డిలు గతకొన్ని నెలల క్రితం వైసీపీ పార్టీని వీడి చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరడం వల్ల వారిని మార్కెట్ కమిటీ పదవి నుంచి తొలగించి ప్రస్తుతం నూతనంగా పోలి గ్రామానికి చెందిన ములక్కాయల సుమిత్ర ను, వైస్ చైర్మన్ గా పోలి మురళి రెడ్డిని నియమిస్తూ స్థానిక ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకొచ్చారు. వీరి ఎన్నిక పట్ల వైసిపి నాయకులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక బాలయోగి బాలికల గురుకుల పాఠశాల ఆవరణంలో దివ్యాంగులకు 12 రకాల ఉపకరణాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి జిల్లా అధికారులు డ్వామా పిడి భూషణ్ రెడ్డి, సర్వశిక్ష అభియాన్ పీడీ అంబవరం ప్రభాకర్ రెడ్డిలు హాజరయ్యారు. దివంగులకు సంబంధిత సైకళ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపి ల్యాండ్స్‌లో కడప ఎంపీ అవినాష్ రెడ్డి సహకారంతో జిల్లాలో 6009 మంది దివ్యాంగులకు రూ.6 కోట్ల నిధుల తోటి ఉపకరణాలు పంపిణీ. చేయడం జరుగుతుందని తెలిపారు. కమలాపురం నియోజవర్గంలో 1203 మంది దివ్యాంగులకు రూ. కోటి 5 లక్షల రూపాయల వ్యయంతో ఉపకరణాలు పంపిణీ. చేయడం జరుగుతుందని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ అండ్ జస్టిస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు స్టేట్ గవర్నమెంట్ సహకారంతో దావ్యాంగులకు ఎలక్ట్రికల్ సైకిళ్లతో పాటు 12 రకాల ఉపకరణాలు పంపిణీ. రాష్ట్రంలో దివ్యాంగుల మొహాల్లో చిరునవ్వులు నింపుతూ పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. దివ్యాంగులకు మనో ధైర్యాన్ని ఆత్మ స్థైర్యాన్ని పెంచే విధంగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేసిన ప్రభుత్వం భారత దేశంలో గతంలో ఎప్పుడూ ఎక్కడ లేని విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో కడప జిల్లాలో దివ్యాంగులకు సహకారం ఉంటుందని తెలిపారు. దివ్యాంగులు ప్రభుత్వం ఇచ్చే తోడ్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన వారిని కోరారు. అంతకుముందే కళాశాల విద్యార్థినీలు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఎన్ సి పుల్లారెడ్డి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి, నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ సాదిక్, ఆర్టికల్చర్ రాష్ట్ర సభ్యుడు ప్రసాద్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలు సరికాదు

ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత ఐదు రోజులుగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ప్రజాస్వామ్య పద్ధతిలో చేపట్టిన సమ్మె పట్ల ప్రజా ప్రతినిధులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవా లని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్యలు డిమాండ్ చేశారు. శనివారం కడపలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెలో భాగంగా చేపట్టిన ఐదవరోజు నిరసన కార్యక్రమానికి మద్దతుగా పాల్గొన్న రమణారెడ్డి, వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల యొక్క డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, పరిష్కరించాల్సింది పోయి, ఎటువంటి రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వకుండా, నిరంకుశ విధానంలో సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీ కేంద్రాలపైకి ఉసిగొల్పి,దౌర్జన్యంగా తాళాలు పగల గొట్టడం దేనికి సంకేతమన్నారు. వెంటనే సదరు ప్రజా ప్రతినిధులు తమ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్రకార్యదర్శి ఎస్.ఎండి. ఇలియాస్ భాష, కడప రీజనల్ కన్వీనర్ అబ్దుల్ వాజిద్, అంగన్వాడీ సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో ముగిసిన మానవీయ విలువల సదస్సు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్‌టియు కళాశాలలో ఈ నెల 12 నుంచి 16వ తేదీ శనివారం ఏర్పాటు చేసిన మానవీయుల సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుండి నిష్ణాతులైన ఆచార్యులు 78 మంది హాజరై వసుదైక సౌభ్రాతృత్వ సమాజ నిర్వహణకు సమ సమాజ అభివృద్ధి కోసం విస్తృంగా చర్చించారు. సమాజంలో పెరుగుతున్న ఆధుని కథతో కూడిన ఎదుగుదల సామాజిక బాధ్యతలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, విద్యార్థులను పరిపూర్ణ వ్యక్తులుగా మానవీయ విలువలతో ఎలా తీర్చిదిద్దాలి, ప్రస్తుత సమాజంలో విపరీతమైన ధోరణలను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రకృతి మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి సరైన అవగాహన ఎలా పెంపొందించాలి అనే అంశాలపై నిష్ణాతులైన ఆచార్యుల,సలహాలు, సూచనలు ,అభిప్రాయాలను అమలు చేయడానికి కావలసిన మార్గాలను సుగుమం చేశాఉ. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమణారెడ్డి మాట్లాడుతూ మానవతా విలువల రీజినల్ డైరెక్టర్ ఆచార్య ప్రశాంతి, డాక్టర్ కుమార్ సంభవ్, డాక్టర్ వినమ్ చిద్రి మానవీయ విలువలను చర్చించుటకు ఏఐసిటిఈ నుండి సిఫారసు చేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.సూర్యనారాయణ రెడ్డి, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శేష మహేశ్వరమ్మ, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ డిమాండ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గ్రామ వార్డ్ సచివాలయం నందు పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అర్లయ్య డిమాండ్ చేశారు. శనివారం కడప నగరంలోని రెవెన్యూ భవన్ నందు ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సచివాల వ్యవస్థ ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ ఉద్యోగుల యొక్క సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయిందని వారన్నారు. అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించుకున్న సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం నోచుకోవడం లేదని వారు విమర్శించారు. మొదట విడత గ్రామ వార్డు సచివాలయు ఉద్యోగులు కోల్పోయిన 9 నెలలు మరియు రెండవ విడత గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కోల్పోయిన 5 నెలల కి సంబంధించిన ఆర్థికపరమైన మరియు సర్వీస్ పరమైన అంశాల పైన ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. ఎనర్జీ అసిస్టెంట్లు యొక్క నియామకం గ్రామ వార్డు సచివాలయాల శాఖ ద్వారా జరిగింది కానీ వారి విధులు డిస్కముల ద్వారా అందిస్తు గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో దాదాపు 135 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు మరియు 200 మందికి పైగా తీవ్ర గాయాల పాలయ్యారు, కనుక వారికి సచివాలయ పరిధిలోనే విధులకు హాజరయ్యే విధంగా మరియు వారి జీతభత్యాలు కూడా సచివాలయ డీడీఓ అధికారి ద్వారా 010 పద్దు ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశానికి ఏపీ జీడబ్ల్యు ఎస్ఈడబ్ల్యుఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టా శ్రీనివాస్, శిరీష్ బాబు, జిల్లా నాయకులు శ్రీకాంత్, ప్రసాద్ రెడ్డి,శివ ప్రసాద్, బాల వరద రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి ప్రతిష్టాత్మక డిజిపి డిస్క్ కమెండేషన్ అవార్డు

విశాలాంధ్ర-కడప : ప్రతిష్టాత్మక డిజిపి డిస్క్ కమెండేషన్ అవార్డుకు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి చేతులమీదుగా అవార్డు ను అందుకున్నారు. కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, 'దిశ', శాంతిభద్రతల విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరచిన ఐ.పి.ఎస్ అధికారులకు కమెండేషన్ అవార్డు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అవార్డును అందుకున్నారు.

దేశానికి ఆదర్శం వాలంటరీ వ్యవస్థ: ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట నియోజకవర్గంలోని సిద్ధవటం మండలం, ఎంపీడీవో ఆఫీస్ నందు రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ఈనెల 21వ తారీఖున సీఎం జగన్ ముందస్తు జన్మదిన వేడుకల సందర్భంగా మండల పరిధిలోని ఒక వాలంటరీకి రెండు జతల చొప్పున సిద్ధవటం మండలం లోని 205 వాలంటీర్లకు "ఎం.ఆర్.కె.ఆర్" కన్‌స్ట్రక్షన్ ద్వారా నూతన వస్త్రాలను స్థానిక ఎమ్మెల్యే మేడా ఇవ్వడం జరిగినది.స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లను నియమించినప్పటి నుండి ప్రజలకు సంక్షేమం అందించడంలో వాలంటీర్ల సేవలు చిరస్మనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలవడంలో వాలంటీర్ల కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ సేవలు అందించడంలో వాలంటీర్లు ప్రజలకు ఎంత చేరువయ్యారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, మండల

-2లో

దేశానికి ఆదర్శం వాలంటరీ వ్యవస్థ: ఎమ్మెల్యే మేడా

(మొదటి పేజీ తరువాయి)కన్వీనర్ నీలకంఠారెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి, గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ అల్లం గోపాల్ స్వామి, జ్యోతి సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి శివారెడ్డి, యానాది రెడ్డి, వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి, రావుల సుబ్బారెడ్డి, జ్యోతి లక్ష్మి రెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ మెరువ బాలాజీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రెడ్డి, మెరువ ఈశ్వరయ్య, సర్పంచుల ప్రతినిధి మల్లు భాస్కర్ రెడ్డి, మేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి జంగాలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, జ్యోతి శివకుమార్ రెడ్డి, గోవిలా శివశంకర్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, సుబ్బరాయుడు, డ్రిప్ సుబ్బారెడ్డి, ముఖ్యమైన నాయకులు, ఎం.పి.డి.ఓ వాలంటీర్ల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

మన్నూర్ అక్బర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటో తారీఖున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమందిని రక్త దాతలుగా చేసి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచిన ఘనత మన్నూరు అక్బర్ దే నని కొండ పాలకొండయ్య ట్రస్ట్ చైర్మన్ కొండ సుబ్బయ్య అన్నారు. శనివారం సాయంత్రం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ కు తన కార్యాలయంలో కార్యాలయంలో ఆర్కే సేవాసమితి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి కొండా సుబ్బయ్య మాట్లాడుతూ గత 13 సంవత్సరాలు పాటు దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కులాలకు మతాలకు అతీతంగా తన మిత్రబృందం మరియు దూదేకుల ముస్లిం యువకులతో రక్తదానం చేయించిన ఘనత మన్నూరు అక్బర్ దేనిని ఎంతగానో కొనియాడారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరిముల్లా, గౌరవ సలహాదారులు పెద్దలు బాబయ్య, రాష్ట్ర కోశాధికారి హుస్సేన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలైకి భారీగా తరలిన అయ్యప్ప భక్తులు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల వ్యాప్తంగా శనివారం అయ్యప్ప భక్తులు ఇరుముడులతో భారీగా శబరిమలై ధర్మశాస్త్ర దర్శనానికి తరలి వెళ్లారు అయ్యప్ప దీక్ష కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప మాలధారణ చేపట్టి 40 రోజులు పాటు కఠోర నియమాలతో దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు ఇరుముడులు కట్టుకుని స్వామియే శరణమయ్యప్ప అంటూ కేరళ రాష్ట్రంలోని శబరిమలైకి భారీగా తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని శివాలయం పెద్ద మాదిగ పల్లి లోని ఆంజనేయ స్వామి ఆలయం నాగర్భమ్మ ఆలయం రాయవరం ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం జీ రెడ్డి వారి పల్లి లోని రామాలయం లో గురు స్వాములు ధనుంజయ రెడ్డి, నాగరాజ, శివయ్య, రెడ్డి ప్రసాద్ ,వెంకట నాగులు ఆధ్వర్యంలో దాదాపు 250 మంది అయ్యప్ప భక్తులు శబరిమలై కి ఇరుముడులతో అయ్యప్ప నామ స్మరణలతో బయలుదేరారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి మనం సామాజిక సేవా సంస్థ టీడీపీ నాయకులు సుగవాసి శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. మనం సామాజిక సేవా సంస్థ ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన బస్టాండ్ రోడ్‌లో రాయచోటి మనం సామాజిక సేవా సంస్థ ద్వారా మనం డైరెక్టర్, తెలుగుదేశం నాయకులు సుగవాసి శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా శనివారం మధ్యాహ్నం జమాల్,రమేష్,అనంత శంకర్ గార్లు అనాధలకు అన్నదానం చేయడం జరిగింది.

సమ సమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : సమ సమాజం కోసం ఏర్పడిన మొట్టమొదటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని, పార్టీ విస్తరణ దిశగా ప్రతి పార్టీ సభ్యుడు పని చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం తిరుపతి రెడ్డి కాలనీ లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం పీడిత జనాల కోసం ఆనాడు ఉన్న బ్రిటీష్ సామ్రాజ్యవాదుల చేతుల్లో బలైపోతున్న ప్రజల కోసం ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. నేడు కూడా పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలలోకి తీసుకెళ్తూ వారిని చైతన్యపరిచి ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడంలో అగ్రగామిగా నిలబడిందని అటువంటి పార్టీలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామ గ్రామాన పార్టీ శాఖలను ప్రజాసంఘాలను విస్తరింప చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 50 మందికి పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేశారు. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పిడుగు మస్తాన్ అధ్యక్షత వహించగా సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, మండల కార్యదర్శి రవికుమార్ శాఖ కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, ప్రసాదు, రవీంద్ర, పీరయ్య, సఫా, గాలి మస్తాన్, విశ్వాసమ్మ, రేణుకమ్మ, రాబియమ్మ మరియు పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్

విద్యార్థులకు పరిశుభ్రమైన నీటిని అందించాలి :సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు:విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు అందించాలని సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం గాలివీడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అపరిశుభ్రమైన నీటిని తాగడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మాత్రం ప్యూరిఫైడ్ వాటర్ సేవిస్తుండగా విద్యార్థులు మాత్రం అపరిశు భ్రమైన నీటిని త్రాగడం పట్ల విచార వ్యక్తం చేశారు. అంతేగాక విద్యార్థులకు వండిన మధ్యాహ్నం భోజనం కాకుండా ఉపాధ్యాయులు మాత్రం ప్రత్యేకంగా మసూరా బియ్యంతో ఆయాల వద్ద వండించుకుని తినడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 700 మంది పైగా విద్యార్థులు వున్న పాఠశాలలో కేవలం ఒకే ఒక్క కొళాయిని ఏర్పాటు చేయడం ఏంటని ప్రశ్నించారు. అపరిశుభ్రమైన బోరు నీటి కోసం విద్యార్థులు మధ్యాహ్నం భోజనం సమయంలో గంటల తరబడి క్యూలో నిల్చొని పట్టుకుని తాగడం కష్టతరంగా మారిందని విద్యార్థుల సమస్యలపై మండిపడ్డారు. ఇలాంటి అపరిశుభ్రమైన నీటిని సేవించడం ద్వారా విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా స్థాయి విద్యాధికారులు స్పందించి పది కుళాయిలు ఏర్పాటు చెయ్యడంతో పాటు ప్యూరిఫైడ్ చేసిన వాటర్ ని అందించాలన్నారు. అంతేగాక విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రధానోపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు తరపున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

జోన్- 4 పరిధిలో కౌన్సిలింగ్

విశాలాంధ్ర-కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో 16 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు(ఎం.పి. హెచ్. ఎ) కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ(రీజనల్) కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగిందని రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రత్న కుమారి శనివారం విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలిపారు. వారు మాట్లాడుతూ16 మంది మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టు లకు కౌన్సెలింగ్ నిర్వహించగా 13 మంది కౌన్సెలింగ్ లో పాల్గొని మల్టిపర్పస్ హెల్త్ సూపర్ వైసర్ (ఎం.పి.హెచ్.ఎస్)లు పదోన్నతి పొంది ఆర్డరు కాపీలు తీసుకొన్నారన్నారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఆర్డీ డాక్టర్ .రత్న కుమారి కౌన్సెలింగ్‌కు ముందు మొదటగా గ్రీవెన్సెస్ కి ప్రాధాన్యత ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్లు అతావుల్లా ,బత్తినయ్య, వనిష,రవికుమార్, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా

విశాలాంధ్ర -కడప : ప్రజలకు అందచేయబడుతున్న ఆరోగ్య సేవల మూల్యాంకనంలో భాగంగా చింతకొమ్మదిన్నె మండలం రసూల్ పల్లి గ్రామసచివాలయ పరిధిలోని గ్రామాల్లో జిల్లా ప్రాజెక్ట్ నిర్వహణాధికారి అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి , జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి , ఎన్.హెచ్.ఎమ్ జిల్లా ప్రోగ్రాం అధికారి నారాయణ, జిల్లా డి. పి. హెచ్. ఎన్. ఓ అరుణ కుమారి, ఎం.ఐ.యెస్ అధికారి రాజశేఖర్ తో కూడిన జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పునరుత్పత్తి మరియు పిల్లల ఆరోగ్యం , హెల్త్ మానేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం, అనీమియా స్క్రీనింగ్, గర్భవతులు మరియు కౌమార బాలికల కార్యక్రమాల యొక్క మూల్యాంకనాన్ని గ్రామసచివాలయ పరిధిలో చేయడం జరిగింది. తదుపరి రిపోర్టులను సంబంధిత రాష్ట్ర విభాగానికి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నెప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ రాఘవేంద్ర మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఎం పి హెచ్ ఎస్ జనార్దన, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రుడి సన్నిధిలో జడ్జీలు

విశాలాంధ్ర-రాయచోటి:శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారిని దర్శించుకొన్న రిటైడ్ హైకోర్ట్ న్యాయమూర్తి మరియు ప్రస్తుత హ్యూయర్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ కామీషన్ ఛైర్మెన్ వెంకటరమణ కుటుంబసమేతం గా శ్రీ స్వామి వారిని దర్శించుకొన్నారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వాగతం పలికి స్వామి వారికి అమ్మవారికి మరియు ఉప ఆలయాలలో అర్చనలు చేసి సన్మానించిన తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డి.వి.రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల రాక్షసంగా వ్యవహరిస్తోంది

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాథ్ నాయక్

విశాలాంధ్ర -సుండుపల్లె : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల రాక్షసంగా వ్యవహరిస్తుందని,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాథ నాయక్ పేర్కొన్నారు అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్ లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త నిర్వాధిక సమ్మెలో భాగంగా సుండుపల్లె పట్టణ కేంద్రంలో ఐదవ రోజు సమ్మె కళ్ళకు నల్ల బ్యాడ్జీలతో గంతలు కట్టుకొని మోకాళ్ళ పైన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాథ నాయక్ అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కో కన్వీనర్ సరోజమ్మ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల రాక్షసంగా ప్రవర్తిస్తుందని, అంగన్వాడి సెంటర్లను బద్దలు కొట్టి కార్యకర్తలను భయభ్రాంతులను గురి చేయడం దౌర్భాగ్యం అని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి గ్రాటిటూడిని అమలు చేయాలని డిమాండ్ ను పరిష్కరించేంత వరకు నిరవధిక సమ్మె ఆగదని వివిధ రూపాలలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యకర్తల పైన రాజకీయ వేధింపులు మానుకోవాలని అంగన్వాడి కార్యకర్తలు తలుచుకుంటే ప్రభుత్వాలే కోల్పోతాయని దానికి ఉదాహరణ గత ప్రభుత్వాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి మండల అధ్యక్షులు సంధ్య, సిబిటియు నాయకులు నాగరాజు అమ్మ, ఏఐటీయూసీ నాయకులు శివకల రెడ్డమ్మ భారతి రామ తులసి తదితరులు పాల్గొన్నారు.

పేదలకి అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి వాస్తవ్యులైన నాగరత్నమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమార్తె ధనలక్ష్మి సౌజన్యంతో శనివారం బస్టాండ్ నందు గల మనం స్వచ్ఛంద సేవా సంస్థలో 40 మందికి అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని ట్రెజరర్ లయన్ హరీష్ చంద్ర తెలిపారు. తదనంతరం దాత ధనలక్ష్మి గారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా పదిమందికి తెలిసి వారు తమ వంతు సహాయం పేదలకు ఉపయోగిస్తారని పేదలకు సహకరిస్తారని ఇలా చేయడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు .కార్యక్రమంలో తిరుమల శెట్టి అనిల్ కుమార్ శెట్టి మనం స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీసమ్మెకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మద్దతు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : స్థానిక పోరుమామిళ్లలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిఐడి జిల్లా ఉపాధ్యక్షుడు యన్.భైరవ ప్రసాద్ అధ్యక్షతన జరుగుతున్నా అంగన్వాడి వర్కర్లు..హెల్పర్లు మినీ అంగన్వాడీ వర్కర్లు ఐదవవరోజు సమ్మెకు బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ టిడిపి అభ్యర్థి బొజ్జరోషన్నలు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ అభ్యర్థి రోషన్న ఇరువురు సంయుక్తంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలిస్తావుందని వైసీపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో పుట్టగతులు ఉండవని అంగన్వాడీ వర్కర్ల హెల్పర్ మినీ అంగనవాడిలో కు పూర్తిస్థాయిలో గత ప్రభుత్వం టీడీపీ ఉన్న సమయంలో జీతాలు పెంచడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడీల పట్ల వ్యవహారశీలి చాలా దుర్మార్గంగా ఉందన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి వైయస్సార్ జగన్ రాజ్యాంగాన్ని ఆంధ్రప్రదేశ్లో పరిపాలిస్తున్నారని వారు మండిపడ్డారు. మా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మేము అసెంబ్లీలో చర్చించి అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీ అంగన్వాడీలకు న్యాయం చేస్తామని జీతాలు పెంచుతామని వారి కోరికలకు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ఈ సమ్మెకు సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్. భైరవ ప్రసాద్ మాట్లాడుతూ ఐదో రోజు అంగన్వాడీల సమ్మెకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం అభ్యర్థి బొజ్జా రోశన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ నెంబర్ అన్వర్ భాషలు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పోరుమామిళ్ల ప్రెసిడెంట్ యనమల సుధాకర్ సీత వెంకటసుబ్బయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, రామ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ పిసిసి నెంబర్ అన్వర్‌భాష, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి మేరీ దస్తగిరిమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ, రేణుక, జ్యోతిమ్మ, రమాదేవి, శ్రీదేవి, లక్ష్మీదేవి, అంగన్వాడి, వర్కర్లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

విశాలాంధ్ర - చెన్నూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు కృతజతలు తెలిపారు. దాదాపు 25 సంవత్సరాలుగా ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్న ఎంపీడీవోల సీనియారిటీ సమస్యలు పరిష్కరించి, కొత్తగా 51 డీఎల్‌డీవో పోస్టులు మంజూరు చేసి 250 మందికి పైగా ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించింది. అంతేకాకుండా కొత్తగా ఏర్పాటుచేసిన 26 డివిజన్లలో 26 డీఎల్‌డీవో పోస్టులు మంజూరు చేయాలని కోరగా అంగీకరించి, క్యాబినెట్‌లో ఆమోదముద్ర తెలిపి నందుకు సచివాలయంలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఏపీజీఎఫ్ ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి, గ్రూప్ -1 అధికారుల సంఘం నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మహేష్, భార్గవి తదితరులు ఉన్నారు.

రేపు ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్సు

విశాలాంధ్ర-లింగాల: ముఖ్యమంత్రి జగన్‌తో సోమవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై మధ్యాహ్నం 12గంగలకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించనున్నారని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది అందరూ ఆయా సచివాలయ ఆర్‌బికెలలో వీడియో కాన్ఫరెన్సుకు హాజరుకావాల్సి ఉందన్నారు. కావున పైన తెలిపిన వారందరూ తప్పని సరిగా వీడియో కాన్ఫరెన్సుకు హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.

విద్యార్థుల శ్రమదాం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిబుల ఐటీలో శనివారం యూనిట్-2 ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతంలోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రపరచారు. అనంతరం వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై కో ఆర్డినేటర్లు అవగాహన కల్పించారు. వివిధ వ్యాధులు సంక్రమణ జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు అండగా ఉంటాం:యల్లటూరు

విశాలాంధ్ర-రాజంపేట: అంగన్వాడి మహిళలకు అండగా ఉంటానని మాజీ డిఆర్డిఏ అధికారి, రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు గత ఐదు రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మెలో శనివారం శ్రీనివాసరాజు పాల్గొని వారికి సంఘీభావం తెలిపి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా యల్లటూరు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లతో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న దీక్షకు తనతోపాటు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. యూనియన్ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, కమిటీ సభ్యులు విజయ, అమరావతి, శివరంజని ఈ సందర్భంగా శ్రీనివాసరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ కుప్పాల జ్యోతి, జనసేన నాయకులు పి వి ఆర్ కుమార్, మంచుకంటి రవి, రాజేష్ వర్మ, నవీన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మహాపాదయాత్రకుయర్రపరెడ్డి అజయ్ రెడ్డి సంఘీభావం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య,కడప ఉమ్మడి జిల్లా జెడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తలపెట్టిన 21వ తిరుమల మహా పాదయాత్రలో గోవింద మాలదారులకు సుండుపల్లి మండలం తరపున రాజంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ అజంతా రాణి పాదయాత్రలో పాల్గొని అమర్నాథ్ రెడ్డికి సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే భాగస్వాములు

విశాలాంధ్ర-గాలివీడు: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే భాగస్వాములనీ, ప్రచారకర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకం లబ్ధి పొందకుండా మిగిలిపో కూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఎంపీడీఓ శేఖర్ నాయక్ పేర్కొన్నారు. మండలం లోని గోరాన్ చెరువు గ్రామం గ్రామ సచివాలయం అవరణంలో సర్పంచ్ దీప్తి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఎంపీడీఓ శేఖర్ నాయక్ సర్పంచ్ దీప్తి వైస్ ఎంపిపి2 శ్రీనివా సులు తదితరులు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నారని అన్నారు. సర్పంచ్ దీప్తి మాట్లాడుతూ ప్రతి పేదవాని అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందనీ, ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికీ ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా గ్యారెంటీ వ్యాన్ గ్రామ గ్రామానికీ వచ్చిందన్నారు.అనంతరం నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా అందించిన సందేశాన్ని అక్కడున్న ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజలి ,మాజీ ఎంపిటిసి చిన్న రెడ్డి, సచివాలయ కన్వీనర్లు వేంకటాద్రి, బ్రహ్మానంద రెడ్డి , పంచాయితి కార్యదర్శి సరోజమ్మ ,వైకాపా నాయుకులు వెంకట శివారెడ్డి దాసరి మధు సూదన్ రెడ్డి,శివ గంగిరెడ్డి,అరవింద్ రెడ్డి, గోపాల్ , అన్నారెడ్డి,పలు శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి:కాంగ్రెస్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే టీచర్లు ,ఆయాల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ అన్నారు. శనివారం రోజు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ధర్నా నిర్వహిస్తున్న అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన వారితో కలిసి ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! 1975లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఐసిడిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది అని ఆయన గుర్తు చేశారు. ఈ పథకానికి ఆయువుపట్టు లాంటి అంగన్వాడి టీచర్లు , ఆయాలను , మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటి వైకాపా ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ ధర్నాలో ,కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, మహబూబ్ బాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సలీం ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బి.సి. సెల్ కార్యదర్శిగా పరశురామ్

విశాలాంధ్ర-గాలివీడు: అన్నమయ్య జిల్లా వై.కా.పా.బిసి.సెల్ కమిటీ కార్యదర్శి గా మండల కేంద్రంలోని పక్కీ రారెడ్డి గారి పల్లెకు చెందిన బండి వెంకట సాయి పరశురామ్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వైకాపా.కార్యాలయం నుంచి విడుదల అయిన జాబితాలో పరశురామ్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బి. సి. సెల్ కమిటీ కార్యదర్శి గా ఎంపికకు సహకరించిన రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కి,మండల వైకాపాకన్వీనర్ యదుభూషణ రెడ్డికి,మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మొహియుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామం నివాసం ఉంటున్న గంగా ప్రతాప్ (29) ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై ఋషికేశవరెడ్డి తెలిపారు. శనివారం మృతుని నివాసంలో ఎవరు లేని సమయంలో మృతుడు ఫ్యానుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారని బంధువులు తెలిపారు. బంధువుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని మరణానికి గల కారణాలను విచారణ చేపట్టారు. కుటుంబ కలహాలతో ప్రాథమిక దర్యాప్తులో వెల్లడించారు ఉరివేసుకొని మరణించినట్లు తెలుపుతున్న బంధువులు తెలిపారు. మృతునికి భార్య ఒక కుమారుడు కలడు. మృతి దేహాన్ని శవపరీక్షనితం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణకు పోలీసులు తెలిపారు.

వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీగా కొన్నిపాటి ప్రసాద్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన అనుబంధ విభాగ కమిటిలో రైల్వేకోడూరుకు చెందిన కొన్నిపాటి ప్రసాద్ కు జిల్లా పదవి దక్కింది. అన్నమయ్య జిల్లా బిసి సెల్ జనరల్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి బిసిలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చారని కొనియాడారు.బిసి లకు అండగా నిలబడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. నాకు కట్టబెట్టిన పదవికి న్యాయం చేస్తానన్నారు. నాకు పదవి రావడానికి కృషి చేసిన సహకరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులుకు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తదితరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

11వ రోజుకు చేరిన రితీష్‌రెడ్డి పాదయాత్ర

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల మండలం చిన్నాయి పల్లె గ్రామం నుంచి పల్లె పల్లెకు రితీష్ రెడ్డి కార్యక్రమం 11వ రోజు అగ్రహారం సిద్ధవరం చల్లగిరెడ్డిల కృష్ణం పల్లీమీదుగా ఎస్ వెంకటాపురం వరకు పాదయాత్ర సాగుతుంది. ప్రజా సమస్యల క్షేత్రస్థాయిలో తెలుసుకొని తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖాయమని అప్పుడు సమస్యలను కచ్చితంగా మా ప్రభుత్వం పరిష్కరిస్తామని కార్యకర్తలకు రితీష్ రెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ నూతన ఇంచార్జ్ మరియు అభ్యర్థి అయిన వజ్రాని కార్యకర్తలకు పరిచయం చేయడం జరిగింది. ఈ పాదయాత్రలో బద్వేల్ యువజన నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ నూతన ఇంచార్జ్ బొజ్జ రోషన్న, ఎక్స్ ఎమ్మెల్యే విజయమ్మ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

నగరంలోని అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే పి. రవి రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు శనివారం వార్డు కౌన్సిలర్లు, అధికారులతో సమక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.300 కోట్లతో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని అధికారులను గుత్తదారులను కోరారు. నగరం చైర్ పర్సన్ మేరీ అధ్యక్షతన సభ ఉదయం ప్రారంభమైంది నగర పంచాయతీ అధికారి రాము నగర పంచాయతీ తీర్మానం పత్రాలను చదివి వినిపించగా వాటిని చైర్పర్సన్ మోపురి మేరి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమీషనర్ దండ రాముడు నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి మొహమ్మద్ సాదిక్ వార్డు కౌన్సిలర్లు ఆపరేటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించండి:చైర్మన్

విశాలాంధ్ర-చెన్నూరు : మండలంలో వెలసిన శ్రీకాశీవిశ్వనాథస్వామి ఆలయఅభివృద్ధికి దాతలు సహకరించాలని శ్రీ కాశీవిశ్వనాథస్వామి దేవస్థాన చైర్మన్ గొర్రెపాటి శివారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చైర్మన్, ఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు. హుండీ ద్వారా 1లక్ష 9వేల 600 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శివారెడ్డి మాట్లాడుతూ దాతలు సహకరించడం వల్లే కార్తీకమాసంలో ఆలయాన్ని ఎంతో అభివృద్ధిపరచడం జరిగిందని గుడి చుట్టుపక్కల మొక్కలు తొలగించి భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చుపెడతామని దాతలు సహకరిస్తే ఇంకా అభివృద్ధిపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, శివారెడ్డి, పోలు రామచంద్రారెడ్డి, ఆర్.సి.కొండారెడ్డి, పెద్ద పుల్లయ్య, ఆలయ అర్చకులు చిన్నసుబ్బయ్య, ఎండోమెంట్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి సేవలో ముక్కా కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత రాజకీయ సీనియర్ నాయకులు ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ,యంగ్ డైనమిక్ లీడర్ సౌమ్యుడు ముక్కా సాయివికాస్ రెడ్డి తదితరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వీరి వెంట బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్కావారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం:చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ తన తండ్రి శివరామయ్య ఆశయం ఒక్కటేనని, పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న అశయాన్ని కుటుంబసభ్యుల సహకారంతో అమలుచేస్తున్నామని తెలిపారు. ప్రతి శనివారం అన్నదానం చేయడమే కాకుండా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని, అలాగే పేద కుటుంబంలోని ఆడపిల్లలకు సామూహిక వివాహాలు జరిపిస్తున్నామని తెలిపారు. దాన గుణం ఉన్న ప్రతి ఒక్కరు పేదలకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి, వెంకటరమణ, వరప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి, ఏసునాథరెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మోటార్ పంప్‌సెట్‌లు

మండల ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని ఉపాధి హామీ పథకం ద్వారా జలకళ లబ్ధిదారులకు అట్లూరు ఎంపిపి ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మోటార్లు, పంపుసెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు రైతులకు ఉచిత బోరుతో పాటు, కరెంటు మోటార్ మరియు పంప్‌సెట్‌లు కూడా ప్రభుత్వమే రైతులకు ఉచితంగా అందజేస్తుందన్నారు. జలకళ ద్వారా ప్రతి రైతుకు సుమారు మూడు లక్షల నుంచి 5 లక్షల వరకు ప్రతి రైతుకు లబ్ది చేకూరుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. 2024 సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సి న అవసరంఎంతైనా ఉందన్నారు. ప్రజా సంక్షేమ దేంగా పనిచేస్తున్న జగనన్నకు ప్రజలు బాసటగా నిలవడం ద్వారా మరో మారు వైసిపి ప్రభుత్వం ఏర్పాటుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొల్లు వెంకటసుబ్బారెడ్డి, పాత అట్లూరు, ఈశ్వర్ రెడ్డి, అగ్రహారం నరసారెడ్డి, సింగన. ఓబుల్ రెడ్డి, పొత్తపి. నరసింహులు, పొత్తపి పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబు రుణం తీర్చుకుందాం : చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన టిడిపి అధినేత చంద్రబాబు రుణం తీర్చుకోవాలంటే రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, పార్లమెంట్ సీనియర్ నాయకులు సుగువాసి సుబ్రహ్మణ్యం, పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి, పిలుపునిచ్చారు. శనివారం బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజంపేట పార్లమెంట్ సర్వసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని,త్వరలో జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబు రుణం తీర్చుకోవాలని ఐటీ నిపుణులకు సూచించారు. అదేవిధంగా సొంత గ్రామాలలో ఓటర్ల జాబితాలో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే సరిదిద్దుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీ నిపుణులకు సూచించారు. అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజును గజమాలతో ఘనంగా బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి ఐటి నిపుణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఆందోళనకు పుట్టా మద్దతు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: అంగన్వాడి సిబ్బంది పట్టువీడటం లేదు. ప్రభుత్వం మెట్టు దిగివడం లేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బేశజాలకు పోకుండా అంగన్వాడి యూనియన్లతో చర్చలు జరిపి వాళ్లు ప్రతిపాదించిన అంశాలు పరిగణలోకి తీసుకుపోవాలని మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకం యాదవ్, సిఐటీయూ నాయకులు సునీల్‌కుమార్ కలిసి మద్దతుతో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు డిమాండ్‌చేశారు. శనివారం అంగన్వాడి కార్యకర్తల ఆందోళన 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బందికి పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలతో పాటు, సుప్రీంకోర్టు సూచించినట్లు గ్రాట్యూటిని, కనీసవేతనాలు, అంగన్వాడి వర్కర్లకు రూ. 26వేలు, హెల్పర్లకు రూ. 20వేలు చేయాలని డిమాండ్‌చేశారు. జీతాలు పెంచేందుకు మాత్రం నిధులు లేవని చెప్పే ప్రభుత్వం ఇంటిపన్ను, కరెంట్ చార్జీలు, చెత్తపన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులు వివిధ రంగాల్లో పెంచిన డబ్బులు ఎక్కడికి పోయాయని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ప్రభుత్వం మొండివైఖరీతో ఉందని సమ్మెలో పాల్గొంటున్న వారిని చూసైన ప్రభుత్వం కల్లు తెరవాలని హితవుపలికారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో అంగన్‌వాడీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ మంజుల, అనురాధ, ప్రభావతి, లతాదేవి, అన్నపూర్ణ, సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మిల్లుశ్రీను, పూజశివయాదవ్, మాజీ సర్పంచులు జయ రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, ముద్దుకృష్ణమ నాయుడు, సుధాకర్ యాదవ్, ఎన్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారించే వరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర-వేంపల్లె: అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సిఐటియు, ఎఐటియుసి నాయకులు లలిత, సావిత్రి, సరస్వతి, శైలజలు చెప్పారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారం 5వ రోజుకు చేరుకోవడంతో జనసేన నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ మహిళాలు అందరూ విన్నూతంగా ఆట పాటలతో డాన్స్ వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 రోజులగా అంగన్వాడీల సమ్మెను చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. అంగన్వాడీలకు అరకొర జీతాలు ఇవ్వడంతో పాటు సంక్షేమ పథకాలను కూడ రద్దు చేయడం శోచనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

ఆశ్రమ వాసులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని వీరనారాయణ స్వామి ఆశ్రమంలో శనివారం ఆశ్రమ వాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జైలు వార్డెన్ స్వర్గీయ ఆలూరు గంగులప్ప 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన సతీమణి ఆలూరు తులశమ్మ, కోడలు కుమారుడు ఉమా, నరసింహులు(సీనియర్ పాత్రికేయులు) కుటుంబ సభ్యులు కలిసి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతి ఏటా వర్ధంతి రోజున సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు నరసింహులు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో గంగులప్ప మనుమరాండ్రు గంగా విఘ్నేశ్వరి, బబితసాయిశ్రీ, ఆశ్రమనిర్వాహకుడు అలిమెల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ రైతు సంఘం

జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంగళరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్ కిసాన్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆకుల వెంగళరెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఆ పార్టీ అధిష్టానం నుంచి వచ్చిన నియామక పత్రాలను వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. గత కొంత కాలంగా వెంగళరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చురుగ్గా పాల్గొంటూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇది వరకు లింగాల మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగిన వెంగళరెడ్డిని జిల్లా స్థాయిలో సేవలు వినియో గించుకునేందుకు కాంగ్రెస్‌పార్టీ ఆ మేరకు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా నియమిం చినట్లు ఆ పార్టీ వర్గీయులు తెలిపారు. ఈ సందర్భంగా వెంగళరెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ కేడర్‌ను మరింత పటిష్టపరచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించి పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి రాయలసీమ ఇన్‌చార్జి జంగా గౌతం, డిసిసి ప్రెసిడెంటు గుండ్లకుంట శ్రీరాములు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి తుపాకుల నూర్‌బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనరు నజీర్ అహ్మద్, సమన్వయ కమిటీ సభ్యులు శ్రీనివాసుల, అమర్, ఉత్తన్న అభినందనలు తెలిపారు.

శ్రీ సాయి హైస్కూల్‌కు బెస్టుస్కూల్ ఎక్సలెన్సు అవార్డు

విశాలాంధ్ర-సిద్దవటం : బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు అందిస్తున్న ప్రతిష్టాత్మక బెస్ట్ స్కూల్ ఎక్సలెన్సు అవార్డ్ కు శ్రీ సాయి విద్యాసంస్థ ఎంపికచేయబడింది. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మొత్తం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రవేటు విద్యాసంస్థలలో బెస్ట్ అకడమిక్ స్టాండర్డ్స్ కలిగిన స్కూల్స్ ను మాత్రమే ఈ అవార్డ్ కు ఎంపిక చేస్తారని, అలాంటి అవార్డ్ కు మన రాష్ట్రంలో ఉన్న 60 విద్యాసంస్థలు ఎంపిక ఇయ్యాయని అందులో మా విద్యాసంస్థ ఎంపికకావడం ఈ అవార్డును డిసెంబరు15, శుక్రవారం హైటెక్ సిటీ, హైదరాబాదు నందు బ్రెయిన్ ఫీడ్ సంస్థ అధినేతలు చేతులమీదుగా తాను మరియు స్కూల్ హెచ్ఎం రేవతిదేవి ఇరువురం అందుకోవడం చాలా సంతోషకరమని తెలియచేశారు. స్కూల్ హెచ్ఎం రెవతీదేవి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో చదివిన పిల్లలందరూ గొప్పగొప్ప స్థానాలలో ఉన్నారని, బెస్ట్ ఆకాడమిక్ ప్లానింగ్ కలిగి ప్రతి విద్యార్థి విద్యలో మంచి స్టాండర్డ్ పెంచడమే తమ విద్యాసంస్థ ముఖ్యలక్షమని, ఇంతటి గొప్ప అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని తెలియచేశారు.

ఆకేపాటి పాదయాత్రకు కొరముట్ల సంఘీభావం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉమ్మడి కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి 21వ తిరుమల మహ పాదయాత్ర సందర్భంగా శనివారం ఓబులవారిపల్లి మండలంలోని ముక్కావారిపల్లి టిటిడి కళ్యాణ మండపం సమీపంలో కడప రేణిగుంట జాతీయ రహదారిలో అమర్ నాథ్ రెడ్డి కి,కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికి తిరుమల మహ పాదయాత్రలో పాల్గొని వారి వెంట నడిచారు.అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కొల్లం గంగిరెడ్డి,ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, యల్లాయపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి, తల్లెం రమణారెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ సాహస శిక్షణా శిబిరానికి వైవియు విద్యార్థులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పదిమంది వలంటీర్లు హిమాచల్ ప్రదేశ్ హట్ కోటిలో నిర్వహించే జాతీయ సాహస శిక్షణా శిభిరానికి బయలుదేరారు. వైవీయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డా.ఎన్.వెంకటరామిరెడ్డి, పీవో డా.కె. శ్రీనివాసరావు ప్రారంబించారు. ఈ నెల 19 నుండి 28 వరకు జరిగే ఈ శిక్షణలో పర్వతారోహణ, వాటర్రాపింగ్ (నీటిలో తెప్పు కట్టడు) పారా సెయిలింగ్ (ఓడనడపడం) మరియు ప్రాథమిక స్కైయింగ్ లలో శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన విద్యార్థులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్.రఘునాధరెడ్డి అభినందించారు. సందర్భంగా వారు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని రావాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అభినందించారు. ఇలాంటి శిక్షలలో పాల్గొనడం ద్వారా ఎన్.ఎస్.ఎస్ వలంటీర్ల చదువులతో పాటు ఇత సామాజిక విషయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సామజిక సేవ చేయడం అల వాటుగా మారుతుందని తెలిపారు.

హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా హౌసింగ్ పిడి ఆఫీస్ లో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నం ప్రయత్నించారు. వివరాలలోకి వెళ్లితే.. నారాయణ రెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో ఇసుకలో అవినీతి అవకతవకలు జరిగాయని వర్క్ ఇన్స్పెక్టర్లు హరి ప్రసాద్, రమేష్ నాయక్ లు ఒకరినొకరు పిడి కి ఫిర్యాదు చేసుకున్నారు. హౌసింగ్ పీడీ ఎదుటే వర్క్ ఇన్స్పెక్టర్ హరి రమేష్ నాయక్ ను చంపుతానని బెదిరించడంతో మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్ చేశారు. అవినీతి పై విచారణ జరిపించాలని రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుండి వెళ్లనని రమేష్ నాయక్ దంపతులు భీష్మించుకుని కూర్చున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం చేరుకోని జిల్లా యస్పీ కి ఫిర్యాదు చేస్తానని వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్ విలేకరుల ఎదుట చెప్పారు.

అంగన్‌వాడీలకు నిరసనకు పుత్తా మద్దతు

విశాలాంధ్ర - కమలాపురం : అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని అణిచివేసేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించడం నిరంకుశ వైఖరి, నియంత పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యుడు పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అంగన్‌వాడీ పూర్తిగా విమర్శించిందన్నారు అంగన్‌వాడీ నాయపరమైన. డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. అంగన్‌వాడీలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఏఐపియుసి కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలపై. కక్షా సాధింపు చర్యలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మానుకోవాలని హెచ్చరించారు ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీల హామీలు అమలుపరచకుండా న్యాయం కోసం పోరాటం చేస్తున్న అంగన్వాడీల సెంటర్స్ తాళాలు పగకొట్టి బ్లాక్మెయిల్ చేస్తూ సచివాలయం ఉద్యోగులతో అంగన్వాడీ సెంటర్స్ నడిపించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం తీరును ఖండించారు. ప్రభుత్వం తీసుకున్న అనాలోచితము మూలంగా ఒకలక్ష్యా 10 వేలు వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి క్లస్టర్ కార్యదర్శి రాణి అధ్యక్షురాలు జ్యోతి కార్యదర్శి టిడిపి మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాషా ఏన్ యుసి రాష్ట్ర నాయకులు శీలం శెట్టి మల్లేష్ నియోజకవర్గం రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి మాజీ ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నరసింహారెడ్డి సుబ్బరాయుడు యాదవ్ నబి టిడిపి నాయకులు కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిరంకుశత్వం విడనాడాలి

విశాలాంధ్ర-కొండాపురం: ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించకుండా వారి పట్ల చూపే నిరంకుశత్వ పాలనను విడనాడాలని సీపీఐ, ఏఐటీయూసీ, టీడీపీ, బీజేపీ నాయకులు పేర్కొన్నారు. అంగన్వా డీల సమస్యల పరిష్కారానికై అంగన్వాడి టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మె 5వ రోజుకు చేరింది. ఈ సంధర్భంగా అంగ న్వాడీ కార్యకర్తలు, ఆయాలు చెవిలో పూలు, నల్ల బ్యాడ్జీలు ధరించి వినూత్నంగా నిరసన చేపట్టారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరిం చకుండా దుర్మార్గంగా అంగన్వాడి సెంటర్ల తాళాలలను పగులగొడుతూ సచివా లయ ఉద్యోగులు, డ్వాక్రా సంఘ సభ్యులు, వాలంటీర్ల సహాయంతో ఉద్యమాన్ని నీరుగార్చి వారిని అణిచివేయాలని చూస్తుం దని ఇలాంటి నిరంకుశత్వ పాలనకు ప్రజలు త్వరలోనే చమరగీతం పాడతారని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్‌బాష, తెలుగుదేశం పార్టీ కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు సుబ్బారావు, వెంకటరమణ, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రమణా ఒడ్డి, కృష్ణారెడ్డి, అంగన్వాడి యూనియన సభ్యులు తారదేవి, పద్మ, జ్యోతి, శివపార్వతి, అంగన్వాడి సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిశ్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి భార్య మౌనికారెడ్డి, అక్క హరితలు పేర్కొన్నారు. పట్టణంలోని 6వ వార్డులో టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ కుమార్ రెడ్డి ఆదేశానుసారం బాబుష్యూరిటి -భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, సాగిలి సుబ్బారెడ్డి, రామకృష్ణ, తమ్మిశెట్టి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటి-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటి-భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, యువనాయకులు నంద్యాల కొండారెడ్డిలు 35వ రోజు పట్టణంలోని 38వ వార్డులో చేపట్టారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ముందస్తు మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. రాష్ట్రం చంద్రబాబుతోనే అభివృద్ధి చెందుతుం దని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి చంద్రబాబును మళ్లీ ముఖ్య మంత్రిని చేసుకోవాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ కౌన్సిలర్ శ్రీరామమూర్తి, పాణ్యం సుబ్బరా యుడు, ఇట్టే సునీల్‌కుమార్, ఇట్టే సుజాత, గంజికుంట ఆంజనేయులు, సుధాకర్, వెంకటేష్, తేజ, పల్లాశేశయ్య, వెంకట సుబ్బయ్య, గంజికుంట నాగదాసు, ఉదయగిరి తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పడం మడమ తిప్పడం జగన్ కు అలవాటే : తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: మాట తప్పడం మడమ తిప్పడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అలవాటేనని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి విమర్శించారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ వైకాపా ది వాతల ప్రభుత్వమని అందుకు .జగన్ రెడ్డి తన పేరును బాదుడు రెడ్డిగా, దంచుడు రె డ్డిగా వాతల రెడ్డి గా మార్చుకుంటే మంచిదన్నారు. వైకాపా అధికారం లోకి వస్తె ధరలు, పన్నులు, చార్జీలు పెంచనే పెంచం ,ఇంకా తగ్గిస్తామని జగన్ మోహన్ రెడ్డీ పాదయాత్ర లో చెప్పారన్నారు. అధికారం లోకి వచ్చాక బాదుడే బాదుడు, దంచుడే దంచుడు, పెంచుడే పెంచుడు. పెట్రోలు,డీజల్ ధరలు పెంచి రూ,19,880 కోట్ల రూపాయలు అదనపు భారాన్ని ప్రజలపై జగన్ మోపారన్నారు.3 సార్లు ఆర్ టిసి చార్జీలు పెంచి రూ,5,243 కోట్ల అదనపు భారం పడింది అన్నారు.. 8 సార్లు కరెంటు చార్జీలు పెంచి రు 24,856 కోట్ల అదనపు భారాన్ని మోపారని తెలిపారు. ఇసుక ధర పెంచి రు 4,200లు కోట్ల అదనపు భారంమోపారన్నారు.మద్యం ధర పెంచి రు 34,000లు కోట్ల అదనపు భారం.పడిందని వెల్లడించారు. ఆస్తి పన్ను పెంచి రు 950 కోట్ల అదనపు భారం.అన్నారు. ఓటిఎస్ ద్వారా రు 3,900 కోట్ల అదనపు భారం.ఇచ్చింది గోరంత,బాదింది కొండంత.అన్నారు.. పిల్లోనికి చాక్లెట్ ఇచ్చి నెక్లెస్ లాక్కున్నట్లుంది. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించి నట్లుందని ఎద్దేవా చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా కు వాతలు పెట్టే వడ్డీ%శీ%చడమే పరిష్కారమని తులసి రెడ్డి తెలిపారు.

అంగన్వాడీల సమ్మెకు సిపిఐ మద్దతు

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి మద్దతు తెలుపుతుందని సీపీఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వారు చేస్తున్న సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గోపవరం మండల కార్యదర్శి డి హెచ్పిఎస్ బద్వేల్ పట్టణ కార్యదర్శి మునిరత్నం ఎస్ఏ ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మేధాశక్తిని కనుగొనేందుకే సైన్స్ ఫెయిర్:ఎంఈవో

విశాలాంధ్ర - చెన్నూరు : పిల్లలో ఉన్న మేధాశక్తిని కనుగొనేందుకే సైన్స్ ఫేర్లు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చెన్నూరులో బాయ్స్ హై స్కూల్ నందు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గంగిరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ప్రాథమికోన్నత/ ఉన్నత పాఠశాలల నుంచి 8, 9, 10 చదువుతున్న విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం మండలస్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రోగ్రాంకి ప్రతి పాఠశాల నుంచి కూడా మండలానికి మూడు ప్రాజెక్టుల ప్రకారం ఇండివిజువల్ గా 08, గ్రూపుగా 08, టీచర్లు 05 ప్రాజెక్టులు రావడం జరిగింది. శాస్త్రీయ పరంగా విద్యార్థుల్లో ఉన్న అంతర్గత శక్తులను బయటకు తీయడం ఈ సైన్స్ ఫెయిర్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. విద్యార్థులు మంచి ఇన్స్పిరేషన్తో ఎక్సిబిట్స్ తయారుచేసి పాల్గొన్నందుకు ఎంపీపీ సురేష్ యాదవ్ విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సునీత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సైన్స్ఫేర్ నందు పాల్గొన్నారు. ఈ సైన్స్ ఫేర్ నందు న్యాయనిర్ణేతలుగా గ్లోబల్ కాలేజీ నుండి వచ్చిన డా.కే.విజయ్, ప్రిన్సిపల్, డా. ఫరూక్ అన్వర్ వైస్ ప్రిన్సిపల్ విచ్చేసి క్రింద తెలిపిన విద్యార్థులను విజేతలుగా తెలిపారు.

మండల సైన్స్ ఫేర్ విజేత రషీద

విశాలాంధ్ర-కాశినాయన : కాశినాయన మండల కేంద్రమైన నరసాపురంలో శనివారం జరిగిన మండల స్థాయి సైన్స్ ఫేర్ పోటీలలో రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల ఐదవ తరగతి విద్యార్థిని యదవల్లి రషీదా విజేతగా నిలిచింది.ఎం.ఈ.ఓ నిర్మల ఆధ్వర్యంలో నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలస్థాయిలో సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వ్యక్తిగత విభాగంలో రషీదా ప్రథమ స్థానం పొందడంలో గైడ్ టీచరుగా వ్యవహరించిన పరిమళ జ్యోతిని పలువురు అభినందించారు. రషీదా గణితంలో చేసిన వర్కింగ్ మోడల్ బాగుందంటూ న్యాయ నిర్ణేతలనుఆకట్టుకుంది. ఏ.పీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సౌజన్య, ఎం.ఈ.ఓ నిర్మలా చేతులు మీదుగా బహుమతులు అందించారు. రషీదా ప్రథమ స్థానం పొందడంపై హెచ్.ఎం రవీంద్రబాబు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్లు హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం కొండిశెట్టి, ఉపాధ్యాయులువాకాచంద్రశేఖర్, పరిమళజ్యోతి, సీ.ఆర్పీలు రవి,రాజు ఎం.ఆర్.సి సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో శనివారం ప్రభుత్వ విద్యాసంస్థలు మరియు కళాశాలలో సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీఈవో, ఆర్ఐఓలకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందించారు. చదువుల పేరుతో విద్యార్థులను మానసికఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సెలవులు ప్రకటించిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల మరియు కళాశాలకి అవి చెల్లుబాటు కాదు అన్నట్లు వ్యవహరిస్తూ నిబంధనలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు ప్లే గ్రౌండ్, అర్హత గల ఉపాధ్యాయులు, పాఠశాల గడువు సమయాలు వీటన్నింటినీ ప్రభుత్వ నిబంధన లెక్కచేయకుండా విద్యాసంస్థలు మరియు కళాశాలలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోవినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు అరుణ్, ఉపాధ్యక్షులు ఎల్ చంద్ర, పొద్దుటూరు నగర కార్యదర్శి ప్రేమ్, సహాయ కార్యదర్శి టోనీ,నాయకులు లక్ష్మీనారాయణ, జై కుమార్,లోకాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం

అంగన్వాడీల దీక్షలకు సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు మేడా బాబు

విశాలాంధ్ర -రాజంపేట:రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమస్యలు పరిష్కారం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై పని కట్టుకుని వేధించడం, వారిపై కేసులు నమోదు చేయడం దారుణమని రాజంపేట టిడిపి నియోజకవర్గ నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి (బాబు) అన్నారు.ఐదు రోజులుగా అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం రాజంపేటలో జరుగుతున్న సమ్మెకు శనివారం సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వెలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లు మెయిన్ సెంటర్ గా మార్చి మినీ వర్కర్లకు ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని ఎస్ఆర్ఎస్ ను రద్దు చేయాలని, అదేవిధంగా 2017 టీఏ, పిఆర్ సి ల తోపాటు ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు కు దీర్ఘకాలికంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి మహేష్, నియోజకవర్గ నాయకులు శివరామకృష్ణదేవరా, ఏం ఎస్ రాయుడు, చిట్వేలు రవికుమార్, టిడిపి నాయకులు రాము,తెలుగు యువత ఉపాధ్యక్షులు హరీష్, వెంకీ, రసూల్, ఆలీ, జగన్, శ్రీనివాసులు రెడ్డి, నాగరాజు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో భక్తి భావం కలిగి ఉండాలి:మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం: మండలం లోని కుమ్మరపల్లి పంచాయతీ కంబారాయన గుట్ట పైన వెలసిన శ్రీ మహా విష్ణు ఆలయంలో వెలసిన దేవతామూర్తులం దరికీ శనివారం రాయచోటి నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం ఉండాలని అన్నారు. మహా విష్ణు ఆలయంలో వెలసిన మహా విష్ణు సమేత శ్రీదేవి భూదేవికి దేవతమూర్తులైన మహేశ్వరునికి ఆంజనేయ స్వామికి అక్కదేవతలకు గోమాతకు విడివిడిగా ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆలయంలో ఉన్న పూజారులు ముక్కోటి బసిరెడ్డి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, రాంబసిరెడ్డి, రాజా రెడ్డి, సహ దేవరెడ్డి, బసిరెడ్డి, లక్ష్మి రెడ్డి .సురేంద్ర, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

19న మండల స్థాయి సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తెలుగు) నందు మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరుగు తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నీలకంఠరావుపేట (తెలుగు) నందు శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ. మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు వారి పాఠశాల స్థాయిలో ప్రథమంగా నిలిచిన ఎక్సిబిట్స్ తో పాల్గొనాల న్నారు. మండలస్థాయికి ఎంపిక అయిన ఎక్సిబిట్స్ ని జిల్లా స్థాయికి పంపించబడం జరుగుతుంద న్నారు. ఈ మండల స్థాయి సైన్స్ నిర్వహణకు అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు. జయచంద్రులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి:కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారానికి 5వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా కడప అర్బన్, గ్రామీణ ప్రాజెక్టు కార్యాలయాలు ఎదుట నిరసన తెలుపుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతమ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విష్ణు ప్రీతమ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలతో పాటు సామాన్య జనాన్ని కూడా ముఖ్యమంత్రి మోసం చేశారని విమర్శించారు. సిబ్బందిని వేదిస్తున్నారని, అసలు విధులు పక్కనపెట్టి పార్టీ కార్యక్రమాలకు వెళ్లమంటున్నారని, వారికి గట్టి సమాధానం చెప్పాలని సూచించారు. ఇక్కడ పనిచేసే కార్యకర్తలకు సంక్షేమ పథకాల్లో కోత పడింది. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారం పెట్టాలని ఆదేశించే వైకాపా ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచాలని అంగన్వాడీలు గగ్గోలు పెడుతున్న పట్టించుకోవడం లేదు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, సీనియర్ నాయకులు వెంకట రమణారెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోఫూరి శ్రీనివాసులు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ ఖాన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన భూమి కొనుగోలు పట్టాలు. పేద ఎస్సీ ప్రజలకు అందించడం మంచి బృహత్తర మైనటువంటి మంచి గొప్ప కార్యక్రమం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ అన్నారు. భూమి కొనుగోలు పథకం బిడ్డలు బిడ్డలు తరం తరం నిరంతరం కూడా. భూమిని నమ్ముకుని ఎస్సీ పేద ప్రజలు బ్రతుకు తున్నంతకాలం. వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని వైయస్సార్ జిల్లా. కడప కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ బాబు అన్నారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన. ఎస్సీలకు.. భూమి కొనుగోలు పథకం ద్వారా. లబ్ధిదారులకు. భూ పంపిణీ పట్టాలు అందజేశారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి.ఈడీ వెంకటసుబ్బయ్య, ఎస్ఎస్సీ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వినోద్ కుమార్ని శాలువాతో కప్పి పూలబొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. వైఎస్ఆర్ సిపి నాయకులు లక్ష్మినారాయణ, జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రేపు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశము మరియు మైనార్టీల ఆత్మీయ సదస్సు పట్టణంలోని చెన్నముక్కపల్లె నందు గల నారాయణ కళ్యాణ మంటపం నందు ఏర్పాటు చేయడం జరిగిందని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్కుమార్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ హాజరు అవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ముస్లిం మత పెద్దలతో మరియు తటస్థులైన ముస్లిం సోదరులతో రౌండ్ టేబుల్ సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

తాటాకు చప్పట్లకు భయపడే ప్రసక్తే లేదు

గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ నాయక్

విశాలాంధ్ర-పీలేరు: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని ఐదవ రోజు పీలేరు పట్టణ కేంద్రంలో జరుగు తున్న నిరవధిక సమ్మెకి సంఘీభావంగా గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ నాయక్ సిపిఐ పీలేరు నియోజక వర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ సిఐ టియు, ఎఐటియు సి జిల్లా నాయకులు, వెంకట్రామయ్య, నరసింహులు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. అంగన్వాడి అక్కచెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటిమీద వ్రాతలుగా మిగిలిందని అంగన్వాడి వర్కర్లు వెల్ఫేర్లు మినీ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లు పర్యవేక్షణ పేరుతో ఫుట్ కమీషనర్, రాజకీయ నాయకులు అనేకమంది విజిట్ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని సర్వీసులో ఉండి చనిపోయిన కనీసం ఆ కుటుం బాలను ఆదుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగేశ్వరి, ఏఐటీయూసీ , సిఐటియు కార్మికులు రూపరాణి, సుహాసిని శోభ, సరళమ్మ, శారద, రామేశ్వరి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, సచివాలయ ఉద్యోగుల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలి

అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే, మంత్రులపై చర్యలు తీసుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ హెచ్చరిక

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్రంలో దాదాపు 54 వేలకు పైబడి అంగన్వాడీ కేంద్రాలు, మూతవేసి లక్ష మందికి పైబడి అంగన్వాడి వర్కర్లు, సహాయకులు, ఆయాలు అంగన్వాడీలు ఐక్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం అమలు చేయాలని సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి అంగన్వాడీలపై దాడులకు పూనుకుం టున్నదని ఎమ్మెల్యే మంత్రులు అంగన్వాడీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకొని అంగ న్వాడీల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శనివారం మదనపల్లి లో జరుగుతున్న అంగన్వాడీల సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ అంగన్వాడీల. సమస్యలపై వినతి పత్రం ఇవ్వడా నికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ దగ్గరకు అంగన్వాడీలు పోతే పెళ్లి కార్డు ఇవ్వడానికి వచ్చారా అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం వాళ్ళను అవమానించడమేనన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే అంగ న్వాడీలు మదమెక్కి సమ్మె చేస్తున్నారంటూ మాట్లా డడం సరికాదన్నారు. అధి కారబలంతో అంగ న్వాడీల సెంటర్లు తాళాలు పగలకొట్టి భయభ్రాం తులకు గురి చేస్తే సమస్యలు పరిష్కారం కావని అంగన్వాడీలు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పోలుసుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టీయు అనుబంధ అంగన్వాడీ సంఘాల నాయకులు చర్చలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పిలిపించి సమస్యలు పరిష్కరించకుండా మోసం చేస్తున్నారని వేతనాలు పెంచబోమని మంత్రులు చెప్పడం అంగన్వాడీలను రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తున్నారన్నారు. అంగన్వాడీలు సమ్మె విరమించి సెంటర్లు తెరవాలని లేనిపక్షంలో ప్రభుత్వం అంగన్వాడీలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పడం వల్ల ముఖ్యమంత్రి అంగన్వాడీల హామీ పట్ల మాట తప్పాడం, మడమ తిప్పాడని అందుకు రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోసి మరో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

తెలంగాణ గవర్నర్ తమిళసై చేతుల మీదుగా..

డబ్ల్యూకేఎంఏ అవార్డు అందుకున్న కరాటే మాస్టర్ సురేష్

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లెకు చెందిన కరాటే మాస్టర్ ఏఆర్ సురేష్ శనివారం చెన్నై లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌం దరరాజన్ చేతుల మీదుగా డబ్ల్యూకేఎంఏ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చెన్నై వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలమురుగన్ మాట్లాడుతూ కరాటేలో దేశ, విదేశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ..బహుమతులు సాధించడంలో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ఇందులోభాగంగా ఇటీవల జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సురేష్ ప్రతిభ కనబరిచారన్నారు. దీంతో ఆయన్ను డబ్ల్యూకేఎంఏ అవార్డు వరించిందన్నారు. ఈనేపథ్యంలో చెన్నైలోని ఓ హోటల్ లో డబ్ల్యూకేఎంఏ ఎక్సలెన్సీ అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారన్నారు. సురేష్‌కు అవార్డు రావ డంపై కరాటే మాస్టర్లు, రాజకీయ, ప్రజాసంఘాల నాయ కులు, ప్రముఖులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

గంజాయి అక్రమ రవాణా జరుగకుండా ముందస్తు చర్యలు

ఏస్ఈబి ట్రైనీ అసిస్టెంట్ సూపరెంటెండెంట్ బి. వినోద్ కుమార్

విశాలాంధ్ర-పీలేరు: గంజాయి అక్రమ రవాణా జరుగ కుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.వై.గురుప్రసాద్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఏస్ఈబి ట్రైనీ అసిస్టెంట్ సూపర్ఇంటెండెంట్ బి. వినోద్ కుమార్, ఏస్ఈబి అధికారులు పీలేరు పట్టణంలో గంజాయి అక్రమ రవాణా జరుగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా సంబంధించి పీలేరు నగర పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్, ఆర్టీసీ కొరియర్ సర్వీస్, టీటీడీసీ , విఆర్ఎల్, నవత,ఏస్ డి ఆర్ ఎల్ క్రాంతి, గరుడ, ఇంద్ర, పార్సల్ కొరియర్ సర్వీసులలో ఏస్ఈబి అధికారులు తనిఖీలు నిర్వహిం చారని తెలిపారు. 2022 గ్రూప్-1 బ్యాచ్ ఏస్ఈబి ట్రైనీ అసిస్టెంట్ సూపర్ఇంటెండెంట్ బి. వినోద్ కుమార్ నేతృ త్వంలో ఏస్ఈబి ఏస్ఐ. లక్ష్మి నరసయ్య మరియు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. పార్సెల్స్ కి సంబంధించిన డాకుమెంట్స్, గూడ్స్ డిక్లరేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాకే అనుమతిం చాలని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పార్సెల్స్‌లో గంజాయి, మత్తు పదార్థాలు లేవని నిర్ధారణకు వచ్చాకే డెలివరీ ఇవ్వాలి అని అన్నీ ట్రాన్స్పోర్ట్, కొరియర్ సర్వీసులకు సర్క్యులర్ జారీ చేశారు.

మందు బాబుల వీరంగం.. ట్రావెల్స్ ఏజెంట్ పై దాడి

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లెలో మందు బాబులు వీరంగం సృష్టిం చారు. శుక్రవారం అర్ధ రాత్రి జరిగిన ఈ ఘటనలో స్థానికంగా ఉండే ట్రావెల్స్ ఏజెంట్ పై దాడి చేసి గాయ పరచారు. ఘటనకు సంబంధించి మదనపల్లి రెండవ పట్టణ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని రామకృష్ణ వీధిలో ఉంటున్న ఆనంద బార్ వద్ద అర్ధరాత్రి వేళ మందు బాబులు రెచ్చిపోయారు. కొత్త ఇండ్లకు చెందిన సాయి, పెద్ద మహేష్ అనే యువకులు అదే కాలనీలో ఉంటున్న ట్రావెల్స్ ఏజెంట్ ఉమా శంకర్ రెడ్డి (40)పై భారీ వద్ద గొడవకు దిగారు. మాట మాట పెరగడంతో వెంట తెచ్చు కున్న ఇనుపరాడితో ఉమా శంకర్ రెడ్డి పై విచక్షణారహితంగా దాడి చేశారు. ఘటనను అడ్డుకోబోయిన మరో వ్యక్తిపైన దాడి జరిగింది. దాడి అనంతరం నిందితులు అక్కడి నుంచి సాఫీగా వెళ్లిపోయారు. గాయపడిన బాధితున్ని స్థానికులు జిల్లా ఆసు పత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటన సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు బారు వద్దకు చేరుకొని విచారణ అనంతరం జిల్లా ఆస్పత్రి వద్దకు వచ్చి బాధ్యతలను పరామర్శించారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఓటర్ జాబితాపై అవకతవకలు..టిడిపి నేతల ఫిర్యాదు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: మండలంలో రూపొం దిస్తున్న ఓటర్లజాబితా పట్ల తప్పుడు వివరాలతో వయస్సు లేకున్నా పలువురు తప్పుడు సర్టిఫికెట్ల ద్వారా ఓటరు నమోదుకు ప్రయత్నిస్తున్నారని మం డల తెదేపా నాయకులు స్థానిక తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్ కు వినతి పత్రం అందించారు. పనిగట్టుకొని ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేపిస్తున్నారని అధి కారులు జాగ్రత్త వహించాలని కోరారు. ఈ సంద ర్భంగా తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ ఇప్పటివరకు అలాంటివి జరగలేదని జాబితా రూపొందించిన తరువాత కూడా అటువంటివేమైనా తప్పులుంటే సరి చేసేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్య క్షుడు గుర్రం మల్లికార్జున రెడ్డి, సీనియర్ నాయకులు వల్లిగట్ల వెంకటరమణ, గాంధీపేట రమణ, మాజీ సర్పంచ్ రాజేంద్ర ఆచారి,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కువైట్ సయ్యద్ భాష, పివి నారాయణ, మోహిద్దిన్ అలీ ఖాన్, ఆనంద,సైదు, ఎండి యూసుఫ్, తాహిర్, జాఫర్ సిద్ధిక్,తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలువల నిర్మాణాలకు శ్రీకారం

విశాలాంధ్ర-పీలేరు: నూతన కాలువల నిర్మాణాలకు పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ శ్రీకారం చుట్టారు. ఆధునిక పద్ధతిలో కొత్త కాలువల నిర్మాణం ఒకటో వార్డు, రెండో వార్డు,మూడో వార్డులలో సుమారు 1500 మీటర్లు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు జీవి శ్రీనాథ్ రెడ్డి, పీలేరు ఎంపీపీ సతీష్ రెడ్డి సహకారంతో పీలేరు గ్రామపంచాయతీ నిధులతో సర్పంచ్ షేక్ జీనత్ షఫీ ఆధ్వర్యంలో కొత్త కాలువల నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి యువ నాయకులు ఎంపీ పిఆర్ఓ ఉదయ్ కుమార్, మైనారిటీ జనరల్ సెక్రెటరీ హు మయూన్, నరేష్ రెడ్డి ఈవో ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ. 2,40 లక్షల మద్యం ధ్వంసం.

విశాలాంధ్ర-మదనపల్లి : బెంగళూరు రోడ్డులోని నక్కల దిన్నె సమీపంలోని ఎస్ఈబి పోలీస్ స్టేషన్లో శనివారం జరిగిన వాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ. 10.50 లక్షలు ఆదాయం వచ్చిందని సెబ్ సీఐ శ్రీహరిరెడ్డి తెలి పారు. అలాగే వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన రూ. 2. 40 లక్షల కర్ణాటక మద్యం ధ్వంసం చేశామన్నారు.

డిజీపి నుండి అవార్డు అందుకున్న

హెడ్ కానిస్టేబుల్..మిరియాల శివరామకృష్ణ

విశాలాంధ్ర-మదనపల్లి : నిమ్మనపల్లి మండల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మిరియాల శివరామకృష్ణ శనివారం ఉత్తమ అవార్డును డిజీపి రాజేంద్రనాథ్ రెడ్డి నుండి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే కేసులను త్వరతగితన చేదించడం, నాటు సారా తయారీని అరికట్టడం, జూదాలు, కోడి పందాలు,నేరాలు అదుపు చేయటంలో శివరామకృష్ణ కీలకంగా వ్యవహరించారు. ఈయన సేవలను గుర్తించి డిజిపి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. విజయవాడలోని డిజిపి కార్యాలయంలో రాజేంద్రనాథ్ రెడ్డి నుండి ఈ అవార్డును శివరామకృష్ణ అందుకున్నారు.

ఘన విజయం సాధించిన లోకేష్ యువ గళం పాదయాత్ర

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ మాజీ మంత్రి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలో సంచలనం సృష్టించి రాష్ట్ర ప్రజల్లో పెను మార్పు తీసుకొచ్చిందని,తెలుగుదేశంపార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి27న కుప్పంలో ప్రారంభమైన యువగళం' పాదయాత్ర వైసీపీ నాయకుల నుంచి ఎన్నోఅవరోధాలు ఎదురైనా లోకేష్ తనగళాన్ని వినిపిస్తూ రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లాలు, 92 నియోజకవర్గాలు దిగ్వి జయంగా కొనసాగిన పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారని అన్నారు. మూడువేల కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో బడుగు బలహీనవర్గాలు, కార్మికులు, కర్షకులు,మహిళలు,ప్రతి సంఘానికి, కులమతాలకు అతీతంగా వైసిపి ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరికి అండగానిలిచి టీడీపీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు అమలు చేయడంకోసం కట్టుబడిఉన్న లోకేష్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారనిఅన్నారు. లోకేష్ అన్న వ్యక్తి రాజకీయాలకు పనిరాడని హేళన చేశారు కానీ తాత తండ్రి మాజీ ముఖ్య మంత్రులు అంటూ ఏనాడు గర్వంగా చెప్పుకోలేదు సాధారణ వ్యక్తిగా రాజకీయాల్లోకి వచ్చి బాధి తులకు భరోసా నిస్తూ, రాజకీ యాలంటే కులాల మధ్య చిచ్చు రేపడం కాదు అంటూ,ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి పార్టీని పటిష్ట చేస్తూ నెంబర్ వన్ నాయకుడిగా చరిత్ర సృష్టించి రాష్ట్రంలో నవ శకాన్ని నిర్మించ పోతున్నారని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బిసిలు కోల్పోయిన రిజర్వేషన్లు. కార్పొరేషన్లు,ఉద్యోగాలు పునరుద్ధరణ కోసం,ప్రత్యేక చట్టాన్ని తీసుకో రావటానికి తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నలభైశాతం పైగా ఉన్న బిసిలు తెలుగుదేశంపార్టీకి బ్యాక్ బోన్ గా నిలిచారని,బిసిల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

దివ్యాంగులను ఆదరించాలి: ఎంఈవో

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సమాజంలోని ప్రతి ఒక్కరు దివ్యాంగులను ఆదరించడం ద్వారా వారికి తగిన గౌరవం ఇవ్వాలని మండల విద్యాధికారి శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పురపాలిక పరిధిలోని భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎంఈవో శివప్రసాద్ మాట్లాడుతూ భవిత కేంద్రం దివ్యాంగులకు వరం అని గుర్తుచేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను పాఠశాలల్లో నమోదు చేయించి భవిత కేంద్రానికి పంపాలని సూచించారు. విద్యతో పాటు వీరిలోని నైపుణ్యాన్ని వెలికి తీయడం ద్వారా అందుకు అనుగుణంగా విద్యా బోధన జరగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, రవికుమార్, నాగమణి, మస్తాన్, నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల న్యాయపోరాటానికి తెదేపా మద్దతు
- నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అంగన్‌వాడీల కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చకుండా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎలా చేస్తారని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రశ్నించారు. అంగన్‌వాడీల న్యాయ పోరాటానికి టీడీపీ సంపూర్ణమద్దతు ఉంటుందన్నారు. ఎర్రగుంట్ల, ముద్దనూరు రెవెన్యూ కార్యాల యాల ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో శనివారం భూపేష్ నిరసన శిబిరాలను సందర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ అంగన్ వాడీలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎందుకంత కక్ష తెదేపా అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కారం అవుతాయని భూపేష్ స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మాట ఇచ్చి ఆనక మడమ తిప్పడం దారుణమన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వమంటే వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డిమాండ్లు నెరవేర్చకపోగా మనోభావాలు దెబ్బతినేలా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి పాలనలోనే రాష్ట్ర సుభిక్షం: బిటెక్ రవి



విశాలాంధ్ర-పులివెందుల: టిడిపి పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి పునరుద్ఘాటించారు. పులివెందుల పట్టణంలో శనివారం పార్నపల్లె రోడ్డు నుంచి ప్రకృతి హోటల్ వరకు బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టో వివరాలను బిటెక్ రవి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంత ప్రజలను ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో టిడిపి పుంజుకుందన్నారు. రానున్న ఎన్నికల్లో పులివెందుల గడ్డపై టిడిపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఆ సమయం కూడా దగ్గరలో ఉందని బిటెక్ రవి చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం అందిస్తామని వెల్లడించారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఆందోళనకు అన్ని రంగాల మద్దతు:సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : అంగన్వాడీ సిబ్బంది పట్టువీడటం లేదు, ప్రభుత్వం మెట్టు దిగి రావడం లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భేషజాలకు పోకుండా అంగన్వాడీ యూనియన్లతో చర్చలు జరిపి వాళ్ళ ప్రతిపాదించిన అంశాలు పరిగణలోకి తీసుకుపోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి, నాయకులు మహమ్మద్ అలీ ఖాన్, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా, సిఐటియు నగర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు సుంకరవి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే. మునయ్య, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు డిమాండ్ చేశారు. శనివారం అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన ఐదవ రోజు సందర్భంగా కడప అర్బన్ ప్రాజెక్టు వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బందికి పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలతో పాటు, సుప్రీంకోర్టు సూచించినట్టు గ్రాట్యుటీని, కనీస వేతనాలు అంగన్వాడీ వర్కర్లకు 26 వేలు, హెల్పర్లకు 20 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశారు. జీతాలు పెంచేందుకు మాత్రం నిధులు లేవని చెప్పే ప్రభుత్వం ఇంటి పన్ను, కరెంటు చార్జీలు చెత్త పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులు వివిధ రంగాల్లో పెంచిన డబ్బులు ఎక్కడికి పోయాయని జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రభుత్వం మొండి వైఖరితో ఉందని సమ్మెలో పాల్గొంటున్న వారిని చూసైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని హితవు పలికారు. బెదిరించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో అంగనవాడీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

చైర్మెన్ లక్ష్మిదేవి అధ్యక్షతన అత్యవసర సమావేశం

రూ.5కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన జరిగింది. శనివారం చైర్‌పర్సన్ ఛాంబర్‌లో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు వార్డులలో అభివృద్ధి పనులకు రాటిఫై చేస్తూ 56అంశాలతో కూడిన అజెండాలోని అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అజెండాలో అభివృద్ధి పనులు పెట్టడం జరిగిందన్నారు. ఆయా పనులకు సోమవారమే వర్క్ ఆర్డర్లు ఇవ్వమని అధికారులకు చెప్పడం జరుగుతుందన్నారు. ఆయా వార్డులలో అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేయించుకోవాల్సిన బాధ్యత కౌన్సిలర్లకు ఉందన్నారు. కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ పనులు పూర్తిచేసిన బిల్లులను సకాలంలో అప్‌లోడ్ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని అన్నారు. కౌన్సిలర్ జిలానిబాష మాట్లాడుతూ ఈనెల 20వ తేదిన శ్రీనివాస్‌నగర్‌లో ఉర్దూ స్కూల్ భవనం ప్రారంభోత్సవం ఉన్నదని, ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. కౌన్సిలర్ వద్ద ఖలీల్ మాట్లాడుతూ తన వార్డులో స్ట్రీట్ లైట్లు కావాలని 6నెలల క్రితం లేఖ ఇచ్చిన స్పందన లేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని సభలో సూచించారు.

మిట్స్ లో ఫ్రెషర్స్ డే
ముఖ్యఅతిథిగా డి ఆర్ డి ఓ డైరెక్టర్ ఎం.కె హెడ్



విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఫ్రెషర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ ఢిల్లీ లోని డి.ఆర్.డి.ఓ డైరెక్టర్ జనరల్ ఎం.కె హడ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో ఏం. కె హడ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి లక్ష్యం అనేది చాలా ముఖ్యమని, ప్రతి విద్యార్థి తమ లక్ష్యం కోసం ఇష్టపడి సాధించాలి అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి తమ విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు దానిని ఎంజాయ్ చేయాలనీ ఆయన అన్నారు. ఈ విద్యార్థి దశ మీ వందేళ్ల జీవితానికి పునాది అని అన్నారు. విద్యార్థి దశ ఎంజాయ్ చేస్తూ తమ గోల్ ని సాధించాలని ఆయన అన్నారు. కలలు సాధించడం మీ చేతి లోనే ఉంది అనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు. సొసైటీ కు పనికొచ్చే విధంగా సాంకేతిక రంగం కొత్త పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు. కార్యక్రమం లో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ మా కళాశాల మీద నమ్మకంతో మీ తల్లి దండ్రులు మా కళాశాలలో మిమ్మల్ని చేర్పించి చదివిస్తున్నారని, అంతే నమ్మకంతో మీ భవిష్యత్తు ను ఉన్నత స్థానాలకు తీసుకువెళ్తామని ఆయన అన్నారు. బి.టెక్ ఎం.సి.ఏ మరియు ఎం.బి.ఏ విద్యార్థులకు రెండు సంవత్సరాలు చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఎం.కె హడ దేశానికి చాల ముఖ్యమైన వ్యక్తి అని, డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్మెంట్ అనేది ఎంతో ముఖ్యమైన సంస్థ అని, ఎన్నో డిఫెన్స్ కు సంబంధించిన పరిశోధనలు దేశానికి అందిస్తున్నాయని, అది ప్రపంచానికి చాటుతున్నారని ఆయన అన్నారు. ఆయన సమయాన్ని మనకోసం కేటాయించి ఇక్కడికి విచ్చేసినందుకు ధన్యవాదనలని అన్నారు. కార్యక్రమం లో ఆర్ ఆర్ ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫస్ట్ ఇయర్ కో - ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యువగళం ముగింపు యాత్రను విజయవంతం చేయాలి:బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 20వ తేదీన నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లి లో ఎన్నికల శంఖారావం సభ భారీ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందని, ముఖ్యంగా ఆ సభకు మన నియోజకవర్గంలో ఉన్న 287 పోలింగ్ బూతుల నుండి ప్రతి బూతుకు ఇద్దరు చొప్పున పాల్గొని ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు శనివారం పట్టణ కేంద్రంలోని బత్యాల భవన్ లోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులతో కలిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"భవిష్యత్తు కు గ్యారంటీ" రిజిస్ట్రేషన్లు ప్రతి బూతులో ఇంకా పూర్తి కాలేదని అన్ని బూతులతో ఈ నెల 25వ తేదీ లోపు పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలని తెలియజేశారు.భవిష్యత్తు కు గ్యారంటీ" రిజిస్ట్రేషన్ చేయడానికి మొబైల్ నెట్వర్క్ లేని(అందని)చోట మాన్యువల్ గా కుటుంబ సమాచారాన్ని తీసుకొని ఆ సమాచారం తీసుకున్నట్లు వారి దగ్గర తీసుకున్నట్లు ఫోటో దిగి నియోజకవర్గ కార్యాలయానికి అందజేయాలని అన్నారు. ఇప్పటివరకు "భవిష్యత్తు కు గ్యారంటీ" కార్యక్రమంలో 50 శాతం పూర్తిచేసిన 13 మంది బూత్ కన్వీనర్లను అభినందించారు. 85.85 పూర్తిచేసి మొదటి స్థానంలో నిలిచిన 127వ బూత్ కన్వీనర్ రుద్రరాజు జనార్దన్ రాజును మరియు 85.71 శాతం పూర్తి చేసి రెండవ స్థానంలో నిలిచిన జగదాబి రాజేంద్ర ప్రసాద్ రాజును ప్రత్యేకంగా అభినందించి వారు ఈ స్థానాల్లో నిలబడ్డానికి ఎలా కృషి చేశారో అన్ని బూత్ కన్వీనర్లకు మీ సూచనలు సలహాలు అందజేయాలన్నారు.పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు నాయకులు, కార్యకర్తలపై పెట్టిన వివరాలను మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు సేకరించి వాటిని కూడా పార్టీ నియోజకవర్గ కార్యాలయానికి 18వ తేదీ సాయంత్రం లోపు పంపాలని తెలిపారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన పార్టీ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని పనిచేయాలని., 2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసి సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్,యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు ఇంకా పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఇక్కడి రాయలసీమథర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నూతన రెగ్యులేషన్, కొత్త కేడర్‌ను ప్రవేశపెట్టి ఇంజనీర్లను విభజించాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రదీప్, ఫైనాన్స్ కార్యదర్శి సత్యనారాయణ, పబ్లిసిటీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.